ప్రజాశక్తి
బుధవారం 24 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రజాశక్తి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

:ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ముద్రించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తన ఛాంబర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తుందన్నారు. పత్రికా రంగంలో 'ప్రజాశక్తి' తెలుగు దినపత్రిక తనకంటు ఓ ప్రత్యేకతను చాటు కుందన్నారు. ప్రజాశక్తి ప్రచురించిన డైరీ, క్యాలండర్‌లో ముద్రించిన పలు అంశాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలిచి ఎప్పటిలాగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు సూచించారు. ప్రజాశక్తి తెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కె.కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యువి.రమణయ్య, స్టాఫ్ రిపోర్టర్ పి.బాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

'నుడా'కు ప్రత్యేక గుర్తింపు

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు

:జిల్లాలో నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా)కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా సరికొత్త ఆలోచనలతో, వినూత్నంగా పనిచేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల నుడా అధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని వేదాయపాలెంలోని నుడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మన్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తొలిసారిగా నుడా కార్యాలయానికి వచ్చిన కలెక్టర్‌కు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు అంశాలపై కమిటీ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నుడా పరిధి వేగంగా విస్తరిస్తుందన్నారు.దీంతో ఆయా ప్రాంతాల్లో గృహ సముదాయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, మాల్స్ వంటి మౌళిక సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయని చెప్పారు. ఈ మొత్తం అభివృద్ధి ప్రక్రియలో నుడా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తాను రెండోసారి నుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టానని, చిరకాలం నిలిచిపోయే అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే తన ఆశయన్నారు. ఇందుకు కలెక్టర్ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు, నెల్లూరు రింగ్ రోడ్డు ఏర్పాటుకు సహకారం అందించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. నుడా కార్యదర్శి అల్లంపాటి పెంచల్‌రెడ్డి, ప్లానింగ్ అధికారులు హిమబిందు, కాలేషా, ఏవోలు హేమలత, ఈశ్వర్‌రాజు, ఈఈ చంద్రయ్య, విద్యుత్ శాఖ ఎస్‌ఈ రాఘవేంద్రన్, టూరిజం అధికారి ఉషశ్రీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఉపాధ్యాయులకు

'టెట్' నుంచి మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించి, విద్యారంగ సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకురావాలని యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉందని, 2010కు ముందే డిఎస్‌సి ద్వారా నియమితులై, పాఠశాల విద్యాశాఖ నిర్వహించే శిక్షణా తరగతుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు కూడా దీనికి లోబడి ఉండాలని పేర్కొనడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉపాధ్యయ సంఘాల విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ మంత్రి రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పి నేటికి దాఖలు చేయకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసినప్పటికీ ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. 2025 జూన్‌లో బదిలీ కోరుకున్న వందలాది ఉపాధ్యాయులు ఇంకా రిలీవ్ కాలేదన్నారు. తాజాగా 1146 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించినప్పటికీ, ఈ సమయంలో కూడా బదిలీ విషయాన్ని పరిగణించకపోవడం బాధాకరమన్నారు. సింగిల్ టీచర్ స్కూల్స్‌లో పని చేసే ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే అవకాశం లేకపోవడం, ప్రభుత్వం మంజూరు చేసిన ఐద ఆప్షనల్ సెలవులు కూడా ఉపయోగించుకోలేకపోవడం సమస్యగా మారిందన్నారు. విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం కనీసం 220 పనిదినాలు ఉండాల్సి ఉండగా, వాస్తవానికి పాఠశాలలు 229 రోజులు పనిచేస్తున్నాయి. అయినప్పటికీ, రెండవ శనివారాలను కూడా పనిదినాలుగా మార్చి బలవంతంగా పనిచేయించడం అసంతృప్తి కలిగిస్తుందన్నారు. ప్రతి నిత్యం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్న నిబంధనలు తొలగించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీస కోవాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేషులు ,చలపతి శర్మ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె . ఖాజావలి కార్యదర్శులు సురేంద్రబాబు నాగిరెడ్డి అనిల్ కుమార్ శైలజ శ్రావణ్ కుమార్ 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఆంధ్ర బాడీ బిల్డర్ పోటీలలో

కందుకూరు యువకుడు ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు :

శ్రీకాకుళం జిల్లా తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డర్ పోటీలలో పట్టణంలోని సంతోష్ నగర్‌కు చెందిన షేక్ అలీమ్ అద్భుత ప్రతిభతో సెకండ్ విన్నర్‌గా నిలిచారు. నిరంతర సాధన, క్రమశిక్షణతో బాడీ బిల్డింగ్‌లో ముందుకు సాగుతున్న అలీమ్‌కు ఆయన తండ్రి షేక్ కరిముల్లా (డిష్ భాషాగా గుర్తింపు పొందిన వారు) అందిస్తున్న సంపూర్ణ సహకారం, ప్రోత్సాహమే ఈ విజయానికి బలమైన ఆధారం అని ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.ఈ సందర్భంగా షేక్ అలీమ్ మాట్లాడుతూ,"మిస్టర్ ఆంధ్ర పోటీల్లో సెకండ్ విన్నర్‌గా నిలవడం నాకు ఎంతో ఆనందాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందన్నారు. ఈ విజయం వెనుక నా తల్లిదండ్రుల ఆశీస్సులు, తన తండ్రి షేక్ కరిముల్లా నిరంతర సపోర్ట్ ఉందన్నారు. త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో మరింత కష్టపడి గోల్డ్ మెడల్ సాధించడమే నా లక్ష్య సాధన అన్నారు.తనను ప్రోత్సహించిన గురువులు, మిత్రులు, కందుకూరు ప్రజలందరికీ హృదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి -గుడ్లూరు విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని గుడ్లూరు మండలం సిఐటియు యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు పోస్టర్ ఆవిష్కరిం చారు. గుడ్లూరు ఉన్నత పాఠశాల ఆవరణంలోజరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు మహాసభల ప్రాధాన్యతను గురించి వివరించారు.రైతు సంఘం నాయకులు దా మా కష్ణయ్య సిపిఎం కార్యదర్శి గుత్తి మల్లికార్జున ఎం సుభాన్ ఐ ద్వా జిల్లా నాయకురాలు సుంకర విజయలక్ష్మి కె కోటేశ్వరమ్మ ఒలుపు కొండయ్య సతీష్ రాపూర్ మాల్యాద్రి రామాల శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సుకు చెందిన విద్యార్థులు పట్టణంలోని వివిధ ఆసుపత్రుల్లో ఒక నెల పాటు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు ప్రణవి హాస్పిటల్, హరిణి హాస్పిటల్, కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,సంకల్ప హాస్పిటల్ లలో శిక్షణ పొందారు. ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణను అందిస్తూ ప్రత్యేక సహాయ సహకారాలు అందించినందుకు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కే. నాగూర్ వలి కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తాం..

బీద, చేజర్ల బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం టిడిపి జిల్లా అధ్యక్షులుగా బీద రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు జిల్లా కార్యాయలంలో బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అబ్దుల్ అజీజ్ నుంచి బీద బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోటండిరెడ్డి గిరిధర్‌రెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు హాజరైయ్యారు. గజమాలతో ఇరువుల నాయకులను సన్మానించారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న చేజర్ల వెంటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తమపై నమ్మకంతో ఐదోసారి బాధ్యతలు అప్పగించారన్నారు. అందరి నాయకులను నమన్వయంతో ముందుకు తీసుకెళ్తామన్నారు.

బీద,చేజర్లను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నాయకులు

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి- ఉలవపాడు :మండలంలోని చాకిచర్ల రైతు భరోసా కేంద్రం పరిధిలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది .మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ పాల్గొని మాట్లాడు తూ పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలన్నారు..వీహెచ్ఎ స్వర్ణ, రైతులు ఉన్నారు.

రాపూరులో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి రాపూరు : రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాపూరు పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ భారీ ర్యాలీకి మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ మెట్టుకురు ధనుంజయ రెడ్డి, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న, శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,రాపూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.. జెఏసి నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక

ప్రజాశక్తి - ఉలవపాడు

మండలంలోని కరేడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుకగా నగదు సహాయం అందించాలని భావించారు. అందులో భాగంగా మంగళ వారం ఆయన సూచనలతో టిడిపి నాయకులు పొడపాటి సుధాకర్, 13 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున నగదు అందించారు. పంచా యతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు కన్నా ప్రసాదు, సుంకర చెంచురామిరెడ్డి, చిట్టాప్రభాకర్ రెడ్డి, ద్వారం స్వామి శేఖర్ రెడ్డి, సంకె పాలచంద్రరావు, స్టూడియో వాసు, సుధాకర్, పున్నేపల్లి శీను ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-కందుకూరు:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా సబ్ కలెక్టర్ డి. హిమవంశి మంగళవారం స్థానిక ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్శనలో భాగంగా ఆయన పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమా ణాలను, పరీక్షలకు వారి సన్నద్ధ తను స్వయంగా పరిశీలించారు. జవాబు పత్రాల పరిశీలన తోపాటు పాఠశాలలో జరుగు తున్న ఇంగ్లీష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల ప్రశ్నాపత్రా లను,వారు రాస్తున్న సమాధాన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల చేతిరాత, ప్రెజెంటేషన్, సమాధానాల సరళిపై టీచర్లకు పలు సూచనలు చేశారు.సమయ పాలనపై ఆదేశాలిచ్చారు. కందుకూరు మండలం ఎంఇఒ కె సుబ్బారెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి,కె రాంబాబు, ఐ వి బి మురళీధర్ రావు ఉన్నారు.

సచివాలయంలో తనిఖీ

సైదాపురం :మండల పరిధిలోని చాగణం సచివాలయాన్ని మంగళవారం ఎంపిడిఒ రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు.పలు సర్వేల గురించి తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-కందుకూరు :

బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారిశ్రీ వివేక డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫేర్వెల్ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో కళాశాల ప్రాం గణంలో ఆకర్షణీయంగా నిలిచారు. సాంస్కృతిక కార్యరకమాలతో అలరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబులు విలువైన సందేశాలను విద్యార్థులకు తెలిపారు. అనంతరం అత్యధిక మార్కులు తెచ్చుకున్న మెరిట్ స్టూడెంట్స్ కు,కళాశాల ఉపాధ్యాయ సిబ్బందికి బహుమతులను అందజేశారు. శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ సిబ్బంది,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ సిబ్బంది,డీన్స్,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడారు.కళాశాల కామర్స్ విభాగ ఇన్చార్జ్ డాక్టర్ సి హెచ్ .శ్రీనివాసరావు మాట్లాడారు.రూపాయ విలువ పతనం- పర్యవసానాలు అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు.కామర్స్ విభాగ అధ్యాపకులు డి.జీవన్, కే .దివ్య, కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుర పాఠశాలలో.. జాతీయ విని యోగదారుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలుర పాఠశాలలో మంగళవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ,డి టి కాటా చెంచు రామయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బస్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నుంచి శింగరాయకొండ రైల్వే స్టేషన్ వరకు నడుస్తున్న నైట్ బస్ సర్వీసు ను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక సిబ్బంది తో సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

కందుకూరు నుంచి రాత్రి 9 గంటలకు, ఒంగోలు నుంచి 11 గంటలు, కందుకూరులో 1 గంట, సింగరాయకొండలో 2 గంటలు, కందుకూరులో3 గంటలు, సింగరాయకొండలో 4 గంటలకు ఆయా రైలు రాకపోకలు చేసే సమయాలలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసును నడుపుతున్నామని చెప్పారు. ట్రాఫిక్ సిఐ శ్యామ్ ప్రసాదు, ఏవో మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ వి. షాలిని రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగులను తీసుకువచ్చిందని, మానవాళి అందరికీ మంచిని పంచిందని తెలిపారు ముఖ్య అతిథిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ పిల్లి అంతోనీ దాస్, బిషప్ హాజరయ్యి క్రిస్మస్ సందేశమిచ్చారు.క్రైస్ట్ ఫాదర్ భాస్కర్,ఫాదర్ హృదయ రాజ్, ప్రిన్సిపల్ ప్రకాష్, స్కూల్ యాజమాన్యం వి.మర్రెడ్డి శ్రీనివాసరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా హాజరైనారు. క్రీస్తు జన్మదిన వత్తాంతాన్ని తెలియజేస్తూ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు పుట్టుక మరియు సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాస్టర్ భాస్కర్ పాల్గొన్నారు. విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కర రావు,.సంస్థ డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడారు. విద్యార్థుల వివిధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ బాలకిషోర్ సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి నిరుపేద లకు రగ్గులు చాపలు ఉచితంగా పంపిణీ చేశారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు : నగరంలోని ప్రగతి నగర్ ఏ బ్లాక్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిసిసి సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలు నిర్వహించి, పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్నదానం జరిగింది.

నెల్లూరు అర్బన్: స్థానిక డైకాస్ రోడ్ లోని జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు కాళహస్తి భవన్ అనుదీప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. కాకాణి గోవర్ధన్ రెడ్డి కేక్ కట్ చేశారు. శాసనమండల సభ్యులు మొరుగు మురళీధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరులో..

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో సాల్వేషన్ ఆర్మీ వారి సేవలను విస్తృత పరచి పేదలకు మరింత సేవలను అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక దర్గా మిట్టలోని డి.హెచ్.క్యూ ప్రాంగణంలో సాల్వేషన్ ఆర్మీ తరపున క్రిస్మస్‌ను పురస్కరించుకుని పేదలకు చీరలు, బ్లాంకెట్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని పేదలకు చీరలు, బ్లాంకెట్లు పంపిణీ చేసి మాట్లాడారు..సాల్వేషన్ ఆర్మీ డివిజినల్ కమాండర్ డి.జోసెఫ్ , వారి సతీమణి సుసీలమ్మ, డివిజినల్ సెక్రెటరీ కలు జయ కుమార్, రత్నం, పాస్టర్లు ప్రశాంత్ కుమార్, జ్యోతి, కోర్ సెక్రటరీ టి.బాల సుధాకర్,టి.విజయ కుమార్,భారతి పాల్గొన్నారు.

ఇంజనీర్స్ అసోసియేషన్

బ్రాంచ్ సెక్రటరీగా విజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ శాఖ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీగా ఎన్నికైన ఏఈఈ విజయ్‌కుమార్‌కు కిసాన్ నగర్ సెక్షన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. మంగళవారం కిసాన్ నగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అసోసియేషన్ బ్రాంజ్ సెక్రటరీగా ఎన్నికైనందుకు సెక్షన్ సిబ్బంది శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది గోపాల్, రాజు, బి.సుమన్, కిషోర్, మురళీ, రఘురామ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రక్తదానం

ప్రజాశక్తి-కందుకూరు

ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు కందుకూరు కొత్త కుమ్మరిపాలెం కి చెందిన గుడ్లూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ నిడమానూరి హరిబాబు వెంటనే స్పందించి గుడ్లూరు నుంచి ఒంగోలు వెళ్లి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ఆదుకుని రక్తదానం చేసిన కానిస్టేబుల్ హరిబాబుకి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హరిబాబు గతంలో అనేక సార్లు ఇలా రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడారన్నారు.

దీక్షలు విరమణ

ప్రజాశక్తి- సైదాపురం

నెల్లూరు జిల్లాలో ఉన్న సైదాపురం మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయు ద్దంటూ జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన జెఏసి దీక్షలు మంగళవారం జెఏసి నాయకులు మాట్లాడుతూ సైదాపురం మండల కేంద్రం లో 8వ రోజు కు రిలే దీక్షలు జరిగాయన్నారు. సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లా లో కొనసాగిస్తారని ఆశిస్తూ 8వ రోజు రీలే దీక్షలను విరామం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.జేఏసీ కన్వీనర్ డిపి పోలయ్య,జె ఏ సి కో కన్వీనర్ ఎన్ గంగాధర్, రత్నయ్య, చెంచయ్య, తుమ్మా రవి, చిరంజీవి, తిరుపతయ్య, పెంచలయ్య, నవకోటి ఉన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణ సమీపంలోని నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని గుర్తించే ప్రత్యేక స్పీడ్ గన్‌తో వాహన తనిఖీలను ఆత్మకూరు ఎస్ఐ జిలాని, వారి సిబ్బందితో మంగళవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో డిఎస్పీ కె.వేణుగోపాల్, సిఐ జి.గంగాధర్ సూచనలతో నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ప్రత్యేక నాకాబంది వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ జిలాని తెలిపారు. ఈ యంత్రం ద్వారా వాహనం ప్రయాణించే వేగాన్ని గుర్తించి వారిపై జరిమానా విధించడం, కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. వీటితోపాటు వాహనాలకు సరైన పత్రాలు లేకున్నా ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. వాహనదారులు ప్రతిఒక్కరూ సరైన పత్రాలను వాహనంతో పాటు ఉంచుకోవాలని మోటార్ వెహికల్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వారితోపాటు హెడ్ కానిస్టేబుల్ జేమ్స్, స్టేషన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన శాంతివర్ధన్ క్రిస్టన్ వందనం పురస్కరించుకొని మంగళవారం వారి తల్లిదండ్రులు జె.సుధాకర్ – జయలక్ష్మి పేర్లపై బుధంగుంట గిరిజన కాలనీలోని పేదలకు పేదలకు దుప్పట్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ఫ్రీ క్రిస్టన్ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు వితరణ చేయించిన దాత సంయుక్త సేవాసంస్థ సభ్యులు శాంతి వర్ధన్, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. శాంతి వర్ధన్ గత 10 సంవత్సరాల నుండి సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు జె సుధాకర్ – జయలక్ష్మి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

సాగునీటిని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలాపురం ఎంపిటిసి పరిధిలో ఉన్న చిన్న సన్నకారు రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసి అంబటి భాస్కర్ రెడ్డి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గండిపాలెం జలాశయం కుడికాలువ కింద కాలువలకు ఇరిగేషన్ శాఖ అధికారులు నీటిని విడుదల చేశారని ఆ నీటితో రైతులు వరి పంటలను సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచన సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధిస్తూ వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు జలాశయం కింద వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సాగునీటి సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలిగిన ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఎఎస్‌పేటలో పల్స్ పోలియో

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండవరంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పిహెచ్‌సి వైద్యాధికారి లక్ష్మీ నరసింహ స్వామి దొబ గుంట, రాజవోలు, హసనాపురం, ఎఎస్‌పేట గ్రామాలలో ఇంటింటా వెరిఫికేషన్ చేశారు. అంతేకాకుండా దర్గాలో బయట ప్రాంతం నుంచి వచ్చిన యాత్రికులలో పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి, పోలియో డ్రాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సున్నా నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 2336 మందికి గాను 2374 మందికి దర్గాకు వచ్చిన యాత్రికులతో కలుపుకొని, 101.2శాతం లక్ష్యాన్ని సాధించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యార్థులు కెరియర్‌పై దృష్టిసారించి మంచిగా చదువుకొని ఉన్నతస్థాయి ఎదగాలని కెరియర్ గైడెన్స్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పలిగల ఆశోక్ సూచించారు. ఈ మేరకు కెరియర్ ఫెస్ట్ / ఎగ్జిబిషన్స్ ప్రిపరేషన్ సందర్భంగా మంగళవారం గొలగమూడిలోని ఎంజెపిఎపిబిసిడబ్ల్యూఆర్ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచే తమ కెరియర్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కెరియర్ ఎక్స్‌పో / ఎగ్జిబిషన్ జరుగనుందని బెస్ట్ మోడల్స్‌ను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.వి.రమణ ప్రసాద్, ఒకేషనల్ ట్రైనర్ బి.అనూష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి మాజీపిఎం చరణ్‌సింగ్

ప్రజాశక్తి-కావలి : ఆహార భద్రత, జీవజాతుల సంరక్షణకు వ్యవసాయం కేంద్రంగా మారిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ రైతు పక్షపాతిగా నిలిచారని సామాజిక కార్యకర్త ఎం.మాల్యాద్రిరెడ్డి అన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని వ్యవసాయ సహాయ సంచాలకుల సి.హెచ్. నాగరాజు, మండల ఎ.ఓ లలిత నేతృత్వంలో స్థానిక కార్యాలయంలో రైతు దినోత్సవం జరిగింది. చరణ్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. జై కిసాన్, జై జవాన్ నినాదంతో రైతు ఆత్మగౌరవాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లారని అన్నారు.

పోలేరమ్మ జాతర మొదటిచాటింపు



ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు గ్రామదేవత పోలేరమ్మ జాతర నిర్వహణకు సంబంధించి మంగళవారం తొలి చాటింపు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో గ్రామ వీధుల గుండా చాటింపు జరిపి జాతర తేదీలు, ఏర్పాట్లపై గ్రామ ప్రజలకు తెలియజేశారు. పోలేరమ్మ జాతరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు ప్రారంభించారు. జాతర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భక్తుల సందడి నెలకొంటుందని తెలిపారు. ఈ చాటింపుతో అల్లూరు గ్రామంలో పండుగ వాతావరణం మొదలైంది. ఈ సందర్భంగా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జరిగే పోలేరమ్మ జాతరలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొంటారని, ఈ ఏడాది కూడా అదేస్థాయిలో జాతర కుల మతాలకు అతీతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాల్యశ్రీనివాసులు రాజు, పప్పు సుధాకర్, చిరంజీవి, బాబు, పెద్దగుంట సర్పంచ్ దాసరి మల్లికార్జున, జలీలాబాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

'విబి జి రాంజి' బిల్లును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-కావలి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వి బి జిరాంజి' బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని మంగళవారం వామపక్ష పార్టీలు కావలి ఆర్‌డిఒకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వల్ల గ్రామీణ వికాసానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందన్నారు. కనుక తక్షణమే ఈ బిల్లును ఊహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ బిల్లులో 100 రోజుల ఉపాధి హామీకి ఎటువంటి గ్యారెంటీ లేదన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90శాతం రాష్ట్రాలు పది శాతం నిధులతో నడుస్తుండగా... తాజా బిల్లులో కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులతో ఈ పథకం అమలవుతున్నట్లుగా ఉందని ఇది రాష్ట్రాలపై తీవ్రమైన భారంగా మారి భవిష్యత్తులో ఉపాధి హామీ పథకం అటకెక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లు వల్ల ఆకలి చావులు, వలసలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జరుగుతున్న గ్రామీణ అభివృద్ధి, పేదల జీవిత భరోసాకు పెనుప్రమాదం ఎదురవుతుందన్నారు.

అంతేకాక రాష్ట్రాలకు భారంగా మారడంతో పాటు కేంద్రం కేటాయించే నిధుల్లో అవసరాల కంటే రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిధులను కేటాయించడంలో వివక్షత పాటించే అవకాశం చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ బిల్లు జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడమే కాకుండా చట్టంలో ఉన్న ఉపాధి హక్కు హామీని కూడా రద్దు చేస్తుందన్నారు. కనుక దేశంలో కోట్లాదిమందికి ఉపాధి హామీని హక్కుగా ఉన్న పథకాన్ని భవిష్యత్తులో నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఆర్‌డిఒకు వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కృష్ణమోహన్, సిపిఐ నాయకులు, ధామ అంకయ్య, కొప్పర్తి నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ నాయకులు కరవది భాస్కర్ తదితరులున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న వామపక్షాల నాయకులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 350 మంది విద్యార్థులకు ప్రత్యేక విషయ నిపుణులచే తయారుచేయబడిన స్టడీ మెటీరియల్‌ను నందవరం ఆదర్శ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధరరావు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి మొదటి మైలురాయి అని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు మోహన్‌ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు యుటిఎఫ్‌కు రెండు కళ్ళు అని ఒక వైపు ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తూనే, మరోవైపు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని, అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక విషయ నిపుణులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయభాస్కర్ రెడ్డి, కటారి సుధాకర్, జిల్లా కౌన్సిలర్లు జీవీ సుబ్బారెడ్డి, మారుతి కేశవరెడ్డి, అధ్యాపకులు మంజుల కుమారి, శివకుమార్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ గంగాధర్‌రావు

క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కావలి

కెసిసి క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2 ఫాంప్లెట్‌ను కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఎంఎల్ఎ సహకారంతో కావలి నియోజకవర్గం, జలదంకి మండల స్థాయి పరిధిలో నిర్వహించనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ 28 నుంచి కావలి – ఉదయగిరి రోడ్డులోని విట్స్ కాలేజ్ పక్కన ఉన్న శాప్ గ్రౌండ్‌లో ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ భావనను పెంపొందిస్తాయన్నారు. క్రీడాస్ఫూర్తితో, క్రీడా నియమాలను పాటిస్తూ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కెసిసి క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఎంఎల్ఎను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

'బీద' నియామకంపై బాబు హర్షం

ప్రజాశక్తి - ఉదయగిరి

ముచ్చటగా మూడోసారి టిడిపి జిల్లా అధ్యక్షునిగా బీద రవిచంద్ర నూతన అధ్యక్షులకు నియామకంపై టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జిల్లా జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా శాసనమండలి సభ్యులుగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిసి నాయకులు బీద రవిచంద్ర యాదవ్‌ను నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా ముచ్చటగా మూడోసారి నియమించినందుకు హర్షం వ్యక్తం చేశామన్నారు. బీద రవిచంద్ర టిడిపిలో అనేక సేవలు చేసిన రవిచంద్రకు టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. గతంలో రెండుసార్లు చేసి మూడోసారిగా జిల్లా అధ్యక్షుడు మూడోసారి ముచ్చటగా అవి చేపట్టడం హర్షణీయమని తెలిపారు. గత శాసనసభ జరిగిన ఎన్నికల్లో కడప జిల్లాలో వంటి చేతితో సమర్థవంతంగా టిడిపిని గెలిపించిన సత్తా ఉన్న నాయకుడు బీద రవిచంద్రను గుర్తించి పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

బీద రవిచంద్రను సన్మానిస్తున్న చెంచలబాబుయాదవ్

గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కావలి

రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కావలి ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ సుధాకర్ అధ్యక్షతన షేక్.ఖాదర్ బాషా ముఖ్య అతిథిగా, గణిత శాస్త్ర పితామహులు, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్, అయ్యాంగార్ 138వ జయంతి కార్యక్రమంలో గణిత శాస్త్రంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం ముందుగా శ్రీనివాస రామానుజన్ అయ్యాంగార్ చిత్రపటంకు పుష్పమాలను సమర్పించి ఘన నివాళులర్పించారు. వక్తలు ప్రసాద్ రావు, బాషా, గనిబాషా, ప్రభాకర్‌లు ప్రసంగించారు. అనంతరం గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్యాంసుధాకర్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలలోని విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. 1)చిత్ర కళలో 1).వై.సుబ్రహ్మణ్యం మొదటి, వై.హరీష్ 2వ ప్రైజ్ 2)వ్యాస రచన 1)పి.వీ. యోగేంద్ర ప్రసాద్, మొదటి 2)ఎం. ప్రణీత్ రెండవ 3)ఎలక్యూషన్ 1)పి.వీ. యోగేంద్ర ప్రసాద్, మొదటి 2)పి.వీ. కిషోర్, రెండవ ప్రైజు, 10మందికి ఇతర బహుమతులు పంపిణీ చేశారు. పై కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని నువ్వురుపాడు పంచాయతీ పాత జంగాలపల్లి గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ గ్రామ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్‌డిఒ పావని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ పావని మాట్లాడుతూ గ్రామంలో రైతుల పొలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తెలియపరిస్తే వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ పావని, తహశీల్దార్ పద్మజా కుమారి, డిప్యూటీ ఎంపిడిఒ భువనేశ్వరి, టిడిపి యువజన నాయకులు వీరపురెడ్డి సుదర్శన్ రెడ్డి, షేక్ ఖాజావల్లి, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అల్లిమడుగు పంచాయితీ తలనూతల సచివాలయంలో మంగళవారం తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఒక మండలం ఒక గ్రామం 4 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఒక మండలం ఒక గ్రామం 4 సందర్శనలు కార్యక్రమం కడనూతల గ్రామ సచివాలయంలో నిర్వహించి రైతుల నుండి అర్జీలు స్వీకరించామన్నారు. కార్యక్రమంలో మొత్తం 13 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహశీల్దార్ భరత్, మండల రెవెన్యూ, సర్వే అధికారులు, పంచాయతీ శాఖల సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

భూసార పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-జలదంకి

వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షల గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం అధికారులు ఎస్.రామన్, జె.నిర్మల పేర్కొన్నారు. మంగళవారం జలదంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సాయిల్ హెల్త్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష రికార్డులను ఎలా తయారు చేసుకోవాలో దాని ఆధారంగా ఎరువులు ఎలా వినియోగించాలో ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనాల సేకరణ, పరీక్షలు, ఎరువుల యాజమాన్యం, స్థూల, సూక్ష్మ పోషకాల వినియోగం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి జి.చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వింధ్యావళి, బయాలజీ టీచర్ సిహెచ్ దయాకర్, అనిత, విద్యార్థులకు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన చిన్నారులతో ఉపాధ్యాయులు

'ఠాగూర్'స్కూల్‌కు ప్రథమస్థానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నెల్లూరులోని సుమంగళి కళ్యాణ మండపంలో మంగళవారం జోనల్ లెవల్లో అబాకస్ పోటీలు నిర్వహించారు. అందులో ఠాగూర్ పాఠశాల నుంచి ఆర్ వి రోహిత జోనల్ లెవెల్‌లో ప్రథమ స్థానంలోనూ, సిహెచ్ విదిజ్ఞ ద్వితీయ స్థానంలోనూ, విజువలైజేషన్లో మోచిత ద్వితీయ స్థానం సాధించి పాఠశాల పేరు జోనల్ లెవెల్‌లో నిలపడం జరిగిందని, ఠాగూర్ స్కూల్ యాజమాన్యం పత్రిక ముఖంగా తెలియజేశారు. అబాకస్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను తయారుచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

బీద రవిచంద్రకు చిత్రపటం అందజేస్తున్న నాయకులు

బీద రవిచంద్రకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా పార్లమెంటు అధ్యక్షుడిగా నియమితులైన ఎంఎల్‌సి బీద రవిచంద్రను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మంగళవారం మాగుంట లేఅవుట్‌లోని బీద నివాసంలో ఆయనను కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, యూనిటీ ఇన్‌ఛార్జి సూరాబత్తి రవీంద్ర, నెల్లూరు పార్లమెంటు ఎస్‌సి సెల్ కార్యదర్శి పలిగల పెంచలయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌ను కలిసిన నలిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి మాల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పి.విజయ్ కుమార్‌ను తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్‌సి కార్పొరేషన్ నిధులు తదితర వివరాల గురించి చర్చించారు.

ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-సంగం

సంగం శివాలయం సెంటర్, బస్టాండ్ సెంటర్‌లలో సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ రాజేష్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండటానికి పాటించాల్సిన నిబంధనల గురించి అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఏదైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యథేచ్ఛగా మద్యం షాపులు

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలో కొండాపురం సత్యవోలు తూర్పు ఎర్రబల్లిలో ఉన్న మద్యం షాపులు బార్ అండ్ రెస్టారెంట్ తలపించే విధంగా నిర్వహణ ఏర్పాట్లు చేసి మద్యం అమ్మకాలు ఎంఆర్‌పి కంటే అదనంగా అమ్ముతున్నారు. అధికారులకు నెలవారీ మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. మామూళ్ల మత్తులో పడి చర్యలు తీసుకోలేదని మందుబాబులు వాపోతున్నారు. అంతేకాకుండా మండలంలోని 19 పంచాయతీల్లో బెల్ట్ షాపులు గ్రామాలలో మూడు నాలుగు చొప్పున ఉన్నాయి. బెల్ట్‌షాప్ నిర్వాహకుల దగ్గర కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు నెలకు రూ.5వేల చొప్పున వసూలు చేస్తున్నట్లు సమాచారం. బ్రాందీ షాప్ నిర్వాహకులు ఎంఆర్‌పి రేటు కంటే రూ.20 అదనంగా తీసుకొని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తుంటే క్వాటర్‌కు రూ.50 చొప్పున రేట్లు పెంచి బెల్ట్ షాపు నిర్వాహకులు బాబుల నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇకనైనా ఎక్సైజ్ శాఖ జిల్లా స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పల్లెల్లో కాయకష్టం చేసిన సొమ్మును మద్యం షాపులవారు దోసుకుంటున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులో నిర్వహణ చేయకూడదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు బెల్ట్ షాపుల నిర్వా పెంచే వారికి సహకరించటం ఎంతవరకు సబబు అనేది గ్రామాలలో ప్రజల ప్రశ్న. చూద్దాం ఇకనైనా చర్యలు ఉంటాయేమోనని వేచి చూడాల్సిందే.

ఓటరుజాబితాపై ఏజెంట్లకు అవగాహన

మాట్లాడుతున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-కావలి : స్థానిక ఆర్.డి.ఒ. కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మంగళవారం కావలి నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లతో (బి.ఎల్.ఎ.) సమ్మరీ రివిజన్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఆర్.డి.ఒ. ఎం.సన్నివంశీ కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్,తో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సమ్మరీ రివిజన్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో ఏజెంట్లకు స్పష్టత లభించిందని పాల్గొన్న వారు అభిప్రాయ పడ్డారు. సమావేశంలో టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, జ్యోతి బాబురావు, వైసిపి నాయకులు కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, వేమిరెడ్డి విజయకుమార్ రెడ్డి, వివిధ రాజకీయాపార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఎన్నికల ఓటరు జాబితాపై అనంతసాగరం తహశీల్దార్ జయవర్ధన్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, బిఎల్‌ఒలతో ఎంపిడిఒ ఆఫీస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. అనంతసాగరం మండలంలో ఉండే అనేక గ్రామ పంచాయతీలో ముఖ్యంగా అనంతసాగరం పంచాయతీలో వార్డుల విభజన గత ఎన్నికలో సరిగా చేయలేదని దాని వల్ల ఓట్లు, వార్డు మెంబర్ అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఓటరు జాబితాలో ఉండే సీరియల్ నెంబర్ ప్రకారం కాకుండా ఒక ప్రాదేశిక ప్రాంతంగా వార్డ్ విభజన చేయాలన్నారు. దానివల్ల గెలిచిన వార్డు మెంబర్ తన వార్డును అభివృద్ధి చేసుకుంటాడన్నారు. అలాకాకుండా ఉండే ఒకే ఇంట్లో ఉండే ఓట్లు తలకొక్క వార్డులో ఉంటున్నారని అలాకాకుండా వార్డుల విభజన ప్రాదేశిక ప్రాంత ఆధారంగా చేయాలని, డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్లు తొలగించాలన్నారు. సూచనలతో కూడిన వినతిపత్రం తహశీల్దార్‌కు సిపిఎం తరపున ఇచ్చారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బిఎల్‌ఒ, బిఎల్‌ఎ, రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోగోలు తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలక్టోరల్ రోల్ స్పెషల్ ఇంటెన్సివ్ రీజనల్‌కు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. రానున్న పంచాయతీ ఎన్నికల రీత్యా 2002, 2020 ఓటర్ జాబితా సవరణపై బిఎల్‌ఎ, బిఎల్‌ఒ, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భరత్, రాజకీయ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల జోరు..

- విచ్చలవిడిగా అమ్మకాలు

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు పట్టణ పరిధిలోని జోరుగా బెల్ట్ షాపులు పెరిగిపోయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి. వింజమూరు బంగ్లా సెంటర్ నుండి దేవత మన సెంటర్ వరకు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. వీటివల్ల వారి పక్కన సాగిస్తున్న చిల్లర వ్యాపారస్తులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది. పేరుకే ప్రభుత్వం బెల్ట్ షాపులను కట్టడి చేస్తున్నామని బెల్ట్ షాపుల పైన కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేపరు ప్రకటన తప్ప ఆచరణలో ఏమీ కనిపించడం లేదు. స్వయంగా ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎదుట బెల్ట్ షాపు అమ్మకాలు జరుగుతూ ఉంటేనే వారు ఏమీ పట్టించుకోకుండా చూచి చూడనట్టు చేయిచాచి వెళ్ళిపోతున్నారు. అలాగే స్థానికులు చాలా పర్యాయాలు పోలీసుల దృష్టికి తీసుకురావడం.. ఆ షాపుల వద్ద గలాటాలు జరగడం.. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సరిదిద్దడం ఇలాంటివి సర్వసాధారణంగా మారిపోయినవి. ప్రస్తుతం సాగిస్తున్న బెల్ట్ షాపులకు నకిలీ మద్యం సప్లయి చేస్తున్నారని కూడా మందుబాబులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఈ విషయం ఎక్సైజ్ పోలీసులకు తెలుసు అయినా కూడా నిమ్మకు నీరెత్తినట్లే సాగిస్తున్న నిర్వాహకులు వారికి మామూలు అందజేస్తూ వీటివల్ల అన్ని విధాలుగా ప్రభుత్వానికి అమాయక ప్రజలను నష్టపోతున్నారు. కావున సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి వింజమూరు పరిసర ప్రాంతాలలో అమ్మకాల సాగిస్తున్న బెల్ట్‌షాపుల పైన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని మహిళలు ప్రజలు కోరుతున్నారు.

In The Court Of The Principal Senior Civil Judge : Nellore

I.P.No. 33 / 2024

Narapareddy Venkateswarlu - Petitoner

Vs

1. Karpurapu Vamsi Krishna and 10 others - Respondents

Notice

To,
R2. Adepalli Siva Sandeep,
S/o **Venkata Subbaiah,**
resident of Door No. 26-578,
Balaji Nagar, Nellore,
SPSR Nellore District.
R4. Syed Sardar Basha,
S/o **Abdullah,**
resident of Door No.20/2/1036,
Mclane's Road, Kotamitta,
Nellore, SPSR Nellore District.
R7. The Manager,
Mobikwik Finance Corporation, No.36 QF + G 8J. Black No.1, RV Nagar, Annanagar East, Chennai, Tamilnadu - 600 102.

పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారికోర్టులో ఐ.పి.నెం.33/2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-1-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

K.M. Krishna, B.A., B.L.,
Petitioner for Advocate, Nellore.